


ఓ సారి ఆర్తిగా దాన్ని తడిమి పెదవులకి ఆనించుకున్నాడు. అతని కన్నీరు చెంపల మీదుగా జారి ఆ పెట్టెలోని వస్తువు మీద టపటప మంటూ రాలింది. అతను భారంగా కళ్ళు మూసుకున్నాడు.

అతని కళ్ళ ముందు తపతి రూపు నిల్చింది. ఇంక తపతి కనిపిస్తుందన్న ఆశ అతనికి పూర్తిగా అడుగంటి పోయింది. తన జీవితం మీదే ఆశ అంతరించింది.

ప్రస్తుతం అతనిక్కావల్సింది మరపు. ఆ మరపుని తెచ్చే మధువు ఆ మధువు తెచ్చే మత్తు.

అదే అతనిక్కావల్సింది.

"బి. పి. పెరిగిపోయింది. ఇలా అయితే చాలా కష్టం" అన్నారు డాక్టర్లు.

"మీరీ తాగుడు మానకపోతే నేను కూడా మీకు శాశ్వతంగా దూరం అయిపోతాను" బెదిరించింది శారదమ్మ-

అన్నింటికీ వేదాంతిలా నవ్వుకున్నాడు మూర్తి. అతని ప్రవర్తనలో మార్పులేదు.

ఎక్కువసేపు ఆ అట్టపెట్టెకేసి చూస్తూ గడుపుతున్నాడు. అలాగే ఆ రాత్రీను

కళ్ళుతుడుచుకుని తిరిగి అట్టపెట్టె మూసి బీరువాలో పెట్టేశాడు మూర్తి.

"మూర్తి"

ఆ నిశ్శబ్ద నిశీధిలో పిడుగులా వినిపించింది మూర్తి కాపిలుపు. చివ్వున తలతిప్పి చూశాడు.

ఎదురుగా రాజేష్!

"నువ్వు ఈ టైమ్‌లో..."

"నేనే . . ఏం చేస్తున్నావ్?" అన్నాడు రాజేష్ కాస్త తీక్షణంగా.

"ఏం లేదు"గభాల్న బీరువా తలుపు వేసేసి ఇవతలగా వచ్చాడు మూర్తి.

అతని గొంతు తడారిపోతోంది. ఎందుకో కంగారు పడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏమిటి అర్థరాత్రి జాగరణ?" రాజేష్ మెల్లగా అన్నాడు స్నేహితుడికేసి పరిశీలనగా చూస్తూ.

"ఏవుందీ .. నిద్రరాలేదు. అవును నువ్వేవిటీ ఇంతరాత్రప్పుడు ఊడిపడ్డావ్?" నవ్వుతూ మాట మార్చాడు మూర్తి

"ఇప్పుడు ఊడిపడలేదు"

"మరి?"

"నీ తాగుడు గురించి, నీ ప్రవర్తన గురించి వింత కథలు ప్రచారంలో కొస్తున్నాయి.అదెంత వరకు నిజమో తెలుసుకుందామని రాత్రి నీ పక్క గదిలోనే పడుకున్నాను." తాపీగా అన్నాడతను.

మూర్తి మాట్లాడలేదు.

"మూర్తీ" మెల్లగా దగ్గరికొచ్చాడు రాజేష్

"ఊ.."

"ఒక్కటడుగుతాను .. నిజం చెప్తావా?"

"ఏమిటి?" అనుమానంగా చూశాడు మూర్తి

"ఆ పెట్టెలో ఏం వుంది?"

"ఆ?" భయంగా చూశాడు మూర్తి.

"నువ్వు ప్రతిరోజూ రాత్రింబవళ్ళు చూసుకుంటూ లోకాన్ని మర్చిపోయే ఆ వస్తువేవిటి?"

"ఏం లేదు రాజేష్ ... .." తడబడ్డాడతను.

"ఏం లేకపోవడమేం? ... చాలా వుంది నీ ప్రవర్తనకీ దానికీ కూడా చాలా సంబంధం ఉంది. ప్లీజ్ ... అదేవిటో నాకు చెప్పకూడదూ?" అనునయంగా అన్నాడు రాజేష్

"అయామ్ సారీ రాజేష్ అది నా వ్యక్తిగత విషయం .. కరడుగట్టిన కఠిన సత్యం.అది బైటపెట్టి నా జీవితాన్ని మరింత తేలిక చెయ్యికోవడం నా కేమాత్రం ఇష్టం

## కాలమ్ దాటిన కథ

ఆరోజు ఎప్పటి లాగానే రద్దీగా ఉంది కోఠీ బజారు.

ఆఫీసు నుంచి వస్తూ కొన్ని పుస్తకాలు కొందామని కోఠీలో దిగి, ఆ రోడ్డమ్మట నడుచుకుంటూ వస్తున్నాను. ఇంతలో సడన్‌గా ఓ షాపు ముందు జనం మూగడం మొదలు పెట్టారు. ఏమున్నా హడావుడిగా వెళుతున్న ఆ జనం, బెల్లం చుట్టూ చేరిన ఈగల్లా కనిపించింది ఆ దృశ్యం. నత్తనడక నడిచే ట్రాఫిక్ పూర్తిగా ఆగిపోయింది.

ఇంతకీ అసలు విషయమేమిటో చూద్దామని కుతూహలంతో ముందుకు వెళ్ళి చూసేసరికి ఓ వింత దృశ్యం కనిపించింది. చక్కటి దుస్తుల్లో ఉన్న ఓ అబ్బాయి, ఓ మోడరన్ అమ్మాయి ముందు మోకరిల్లి "నా పర్సు నాకిచ్చేయండి" అని ప్రాధేయపడుతున్నాడు. "నేను అన్యాయం చేసిన మాట నిజమే, నన్ను వదిలి వెళ్ళాలను కుంటే వెళ్ళు కాని నా పర్సు మాత్రం ఇచ్చేయి" అని అర్థిస్తున్నాడు. ఆమె అతన్ని తోసుకుని వెళ్ళడానికి ప్రయత్నిస్తుంది, కాని అతను నెమ్మదిగా ఆమె చేయి పట్టుకుని వెనక్కి లాగి "పర్సు ఇచ్చేస్తే నా దారిన నే పోతా" అంటున్నాడు.

ఆ వింతను చూస్తున్న ప్రేక్షకుల మాత్రం పైన పడుతోన్న ఆ వినోదం, ఓ యువజంట మధ్య అసాధారణ తగాదా అనిపించి, కొత్త ఆసక్తితో మరికాస్త ఆతృతతో ముందుకు ఏం జరుగుతుందోనని ప్రేక్షకుల సందోహం చూస్తూ నిలబడ్డారు.

ఇంతలో ప్రేక్షకుల్లోంచి ఓ పెద్ద మనిషి ముందుకు వచ్చి ఆపద్బాంధవుడిలా ఆ కుర్రాడి తరఫున వకాల్తా పుచ్చుకున్నట్లు ఆ అమ్మాయితో చాలాసేపు వాగ్వివాదం చేసి పట్టుదలగా ఎట్టకేలకు, పర్సు ఇప్పించాడు.

ఆ అమ్మాయి తత్తరపాటుతో ఆ పర్సును ఆ అబ్బాయి చేతిలో పడేసి ఏవో మాటలు అంటూ మాయమైపోయింది.

ఇక ఇంత మాత్రమూ ఆ తతంగం అంతా చూస్తూ గుమిగూడిన జనం ఆ అబ్బాయి చుట్టూ చేరి అసలు సంగతేమిటని అడిగారు. దానికి అతను చెప్పిన జవాబు వారి మీద "మెరుపు దాడి"లాంటి ప్రభావం చూపించినట్లు ఆ జనం అంతా తెల్ల మొహాలు వేశారు.

ఆ అబ్బాయి కథనం ప్రకారం అసలు జరిగిన దేమిటంటే షాపులోంచి వస్తున్న ఆ అమ్మాయి జన సమూహంలోంచి షాపులోకి వస్తున్న ఆ అబ్బాయి జేబులోని పర్సు కొట్టేయడానికి ప్రయత్నిస్తుండగా

### వింతతగాదా

అతను ఆమె చెయ్యి పట్టుకున్నాడట. అందమైన ఆడవారంటే మక్కువ అభిమానం కలవాడై అంత మంది ప్రజల సమక్షంలో ఆమెను కించపరచడం ఇష్టంలేక ఆ విధంగా నాటకం ఆడవలసి వచ్చిందని చెప్పేసరికి నా మనసు పోయింది.

ఇంతలో ఒకాయన ఉన్నట్టుండి "బాబోయ్ నా పర్సు" అని పెద్ద కేక పెట్టాడు. ఏమయిందంటే అన్నా అర్థం కాక. "నా పర్సులో ... రెండు వందలు... పోయిందండీ" అన్నాడాయన తడబడుతూ.

చుట్టూ పరికించి చూశాను. అంతసేపు నాటకం ఆడిన ఆ అబ్బాయీ, ఆ అమ్మాయీ సహాయం చేసిన దానికి కృతజ్ఞతాభావంతో ఆ గుంపులోంచి ఎప్పుడో జారుకున్నారు.

—గౌరీశంకర్